స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాధాన్యతనివ్వాలి

సంతకాల సేకరణలో ఎన్‌పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య

-ఎన్‌పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 1: రాష్ట్రంలోని పంచాయతీ, మున్సిపాలిటీ, ఎంపీ, జడ్పీల్లో ఇద్దరు దివ్యాంగులను నామినేట్ చేయడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని కోరుతూ ఈ నెల 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సంతకాలు సేకరించనున్నట్లు తెలిపారు. శనివారం మెదక్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్టు ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) దివ్యాంగులు ఉన్నారన్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌గడ్ ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరిని నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి య శోద, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ, ఉపాధ్యక్షులు కిష్టయ్య, భాగ్య, స్వరూప, చంద్రమ్మ, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, లింగం, సత్యమ్మ, జయమ్మ, గణేశ్ పాల్గొన్నారు.

దోమకాటుకు సస్యరక్షణ చర్యలు

వరి పంటపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారి, సోలార్ దీపాలు

రామాయంపేట, మార్చి 1: వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, లేకుంటే సూక్ష్మ పోషకాలు అధికమై వరిని నాశనం చేస్తాయని ఏఈ రాజ్‌నారాయణ తెలిపారు. శనివారం రామాయంపేట మున్సిపాలిటీలోని కోమటిపల్లి, గొల్పర్తి గ్రామాల్లో రోగాల బారినపడ్డ వరి పంటను పరిశీలించారు. వరిలో పురుగు నాశనం కావాలంటే రాత్రి పూట సోలార్‌తోగాని విద్యుత్ లైట్లను గాని పొలం నడి మధ్యలో అమర్చాలన్నారు. యాసంగిలో ఎక్కువ శాతం కాండం తొలుచు పురుగు, తల్లి పురుగు అధికంగా వస్తాయన్నారు. తల్లి పురుగు వరి ఆకులు తినేసి ఎర్రగా మారుస్తుందన్నారు. తల్లి పురుగు పోవాలంటే విద్యుత్ దీపాలు వెలిగించాలన్నారు. ప్రాథమిక దశలోనే గుర్తించి కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 8కేజీలు, పిప్రోనిల్ 4 కేజీలు, క్లోరాంతోనిప్రోల్ 4కేజీలు పొలంలో చల్లడంతో పురుగును నివారించవచ్చన్నారు.

వంద శాంత పన్ను వసూలు చేయాలి

డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మంచి నీటి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 1: నెలాఖరు నాటికి వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయిలో పన్నులు వసూలు చేస్తున్న బృందాలను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ మొండి బకాయిదారుల విషయంలో యాజమానులకు నోటీసులు జారీ చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నమన్నారు. 12వ వార్డులోని పిల్లీకోటాల్‌లో డబుల్ బెడ్‌రూమ్ కాలానీలో భగీరథ నీటి పనులను పరిశీలించారు. ఆయన వెంట డీఈ మహేశ్, ఏఈ బాలసాయగౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ గౌడ్, టీపీఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ట్విన్నింగ్ ప్రోగ్రామ్

విజేతలకు బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ ఫర్హానా

నర్సాపూర్, మార్చి 1: మండలంలోని జక్కపల్లి గ్రామంలో మోడల్ స్కూల్‌లో ట్విన్నింగ్ ప్రోగ్రాంను శనివారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఫర్హానా తెలిపారు. సైన్స్‌ఫెస్ట్, టీఎల్ఎమ్ మేళా, కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. పోటీలో విద్యార్థులకు ఎంఈవో తారాసింగ్ బహుమతులు అందజేశారు.

ప్రవేశాలకు గడువు పెంపు

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు గడువును ఈనెల 10 వరకు పొడగించినట్లు ప్రిన్సిపాల్ ఫర్హానా తెలిపారు. ఖాళీ సీట్ల భర్తీకి 6 నుంచి 10 తరగతులకు ఈ నెల 10వ తేదీ గడువు తేదీని పొడగించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రశంసా పత్రాలు అందజేస్తున్న హెచ్ఎం కృష్ణ

చిలిపిచెడ్, మార్చి 1: మార్షల్ ఆర్ట్స్‌లో రాణిస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని హెచ్ఎం కృష్ణ అన్నారు. గౌతాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయస్థాయి కుంగ్‌ఫూ చాంపియన్ షిప్ పోటీలో దీప్తి, దివ్య, నిత్య విజయం సాధించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రామాయంపేట, మార్చి 1: సీజనల్ వ్యాధులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఏఎన్ఎంలు, ఆశవర్కర్లకు డి.ధర్మారం పీహెచ్‌సీ వైద్యురాలు హరిప్రియ శనివారం సూచించారు. పీహెచ్‌సీలోని గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి నీటి కుళాయిలను పరిశీలించాలన్నారు. ఆమె వెంట సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

ప్రకృతి వనాన్ని పట్టించుకోరా?

- పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలతో నిండిన వనం
- పట్టించుకునే వారులేక ఎండిపోతున్న మొక్కలు
- శిథిలావస్థకు చేరుకున్న ఆట వస్తువులు
- పూర్తిగా పాడైన వాకింగ్ ట్రాక్

పిచ్చి మొక్కలతో పేరుకుపోయిన మనోహరాబాద్ పల్లె ప్రకృతి వనం ముఖద్వారం

పల్లె ప్రకృతి వనంలో ఆకతాయిలు ధ్వంసం చేసిన వాకింగ్ ట్రాక్

మనోహరాబాద్, మార్చి 1: పల్లెల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పర్చడానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పల్లెలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయించారు. అందులో వందల రకాల ఆయుర్వేద, ఔషధ మొక్కలు నాటించారు. ప్రకృతి వనంలో పచ్చని చెట్లు, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లలు ఆడుకునేందుకు ఉయ్యాలలు, జారుడు బండలు, కూర్చోవడానకి రౌండ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. నిర్వాహణ బాధ్యతను పంచాయతీకి అప్పగించారు. పదేండ్ల పాటు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పల్లె ప్రకృతి వనాలు చిన్నపాటి అడువుల్లా ఆనాడు నాటిన మొక్కలు చెట్లుగా పెరిగాయి. ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపేందుకు పల్లె ప్రకృతి వనాలను అందంగా తయారు చేయించారు. దీంతో పిల్లలు, పెద్దలు ఉదయం, సాయంత్రం వేళల్లో పల్లె ప్రకృతి వనాల్లో గడిపేవారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిపోయింది.

పట్టించుకునే నాథుడు కరువు

మనోహరాబాద్ పల్లె ప్రకృతి వనాన్ని పట్టించుకున్ననాథుడే కరువయ్యాడు. విలువైన ఆయుర్వేద జాతులకు చెందిన వందల రకాల చెట్లు ఆదరణకు నోచుకోక ఎండిపోతున్నాయి. ప్రకృతి వనాలు మొత్తం చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. ఇక క్రీడా వస్తువులు శిథిలావస్థకు చేరుకున్నాయి. వాకింగ్ ట్రాకులను ఆకతాయిలు ధ్వంసం చేశారు. సాయంత్రం అయితే చాలు ఆకతాయిలు, మందుబాబులకు అడ్డాగా మారాయి. ఇకనైనా అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలపై దృష్టి సారించాలని, పల్లె ప్రకృతి వనాల్లో అభివృద్ధి పనులు చేపట్టి మళ్లీ ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

మనోహరాబాద్ పల్లె ప్రకృతి వనంలో శిథిలావస్థకు చేరుకున్న పిల్లల ఆట వస్తువులు

పల్లె ప్రకృతి వనంలో నిరుపయోగంగా పడి ఉన్న మొబైల్ టాయిలెట్

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేశ్

- అదనపు కలెక్టర్ నగేశ్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 1: ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలు పకడ్బాందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేశ్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ అధికారులు, కస్టోడియన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు జిల్లాలో 60 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 10,388 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రశ్న పత్రాలను సీసీ కెమెరాల నిఘాలో ఓపెన్ చేయాలని సూచించారు. ఈ ఏడాది వార్షిక పరీక్షల్లో 24, 12 పేజీల బుక్‌లెట్‌లో పరీక్షలు రాయలన్నారు. అదనపు జవాబు పత్రాలు ఉండవన్నారు. దీనిపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఈవో రాధాకిషన్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ రామేశ్వర ప్రసాద్, అకాడమిక్ అధికారి సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈవోలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫెయిర్

సైన్స్ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థులు

మెదక్‌రూరల్, మార్చి 1: మంబోజిపల్లిలోని గీతాపాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ శాస్త్ర ప్రదర్శనలు రూపొందించి ఆవిష్కరించారు. సైన్స్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. హెచ్ఎం మాధవి, రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల బిల్లులు తనిఖీ

మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ పీడీ రంగాచార్యులు

చిన్నశంకరంపేట, మార్చి1: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీలో చేపట్టిన పనుల బిల్లులను జిల్లా అడిషనల్ పీడీ రంగాచార్యులు శనివారం తనిఖీ చేశారు. 2023-2024 వార్షిక సంవత్సరానికి మండల వ్యాప్తంగా 349 పనులు చేపట్టారు. కూలీలు, కొనుగోలు చేసిన వస్తువులకు రూ.8,39,45,557 ఖర్చు చేశారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ పథకంలో 35 పనులు జరిగాయని, కూలీలు కొనుగోలు చేసిన వస్తువులకు రూ.3,66,78,609 ఖర్చు చేశారని వివరించారు. తనిఖీ అనంతరం ఉపాధి హామీ సిబ్బంది నుంచి రూ.1,45,984 డబ్బులు రికవరీ చేయాలని ఆదేశించారు. ఉపాధి సిబ్బందికి రూ.20 వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సోషల్ ఆడిట్ అధికారి సంపత్, హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్‌రెడ్డి, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పీ రవి, ఎంపీడీవో దామోదర్, ఏపీవోలు వెంకటసాయి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

కొల్చారం: మాదిగ అమరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

మెదక్ అర్బన్: మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యాదగిరి

ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. మాదిగ అమరవీరులను ఎన్నటికీ మరచిపోవద్దని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

- న్యూస్ నెట్‌వర్క్, మెదక్, మార్చి 1

రామాయంపేటలో..

నిజాంపేటలో..

గుంతలమయంగా కల్వకుంట బీటీ రోడ్డు

గుంతలమయంగా కల్వకుంట-ఖాజీపూర్ ప్రధాన బీటీ రోడ్డు

నిజాంపేట, మార్చి 1: మండలంలోని కల్వకుంట నుంచి ఖాజీపూర్ వరకు గల బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. విద్యా, వ్యవసాయం, వ్యాపార, వాణిజ్య అవసరాలకు ప్రధానంగా ఈ బీటీ రోడ్డు గుండా ప్రయాణించాల్సి వస్తున్నదని కల్వకుంట గ్రామస్తులు లక్ష్మణ్, యాదగిరి తెలిపారు. ప్రస్తుతం గుంతలుగా మారిన బీటీ రోడ్డుపై వాహనాల రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. అధికారులు స్పందించి బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

ఏడుపాయల ఆదాయం రూ.61.50 లక్షలు

ఏడుపాయల్లో హుండీ లెక్కింపు

పాపన్నపేట, మార్చి 1: ఏడుపాయల వనదుర్గామాత జాతర ఆదాయం (16 రోజులకు) రూ.61లక్షల 50వేల 237 వచ్చినట్టు అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఈవో చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాజరాజేశ్వరి సేవసమితి ఆధ్వర్యంలో గోకుల్‌షెడ్‌లో హుండీ లెక్కించారు. ఇందులో బంగారం, వెండి వస్తువులు మినహా నగదు రూపంలో రూ.24.56 లక్షలు, ప్రసాద విక్రయలు రూ.28 లక్షల 71 వేల 060, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.9 లక్షల 800, కేశఖండనం రూ.68 వేల 150, ఒడిబియ్యం రూ.53 వేల 950 మొత్తం రూ.61 లక్షల 50 వేల 237 ల ఆదాయం వచ్చింది. పోలీస్‌లు బందోబస్తు కల్పించారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చేగుంట, మార్చి1: విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడీఈ ఆదయ్య, చేగుంట ఏఈ భరత్ శనివారం తెలిపారు. వేసవిలో నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చేగుంట టౌన్, వడియారం, కర్నాల్‌పల్లి, చిన్నశివునూర్, అనంతసాగర్, గొల్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రీలకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని, వినియోగదారులు, ఇండస్ట్రీల యజమానులు గమనించి, సహకరించాలని ఏడీఈ ఆదయ్య, ఏడీఈ భరత్ కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట, మార్చి 1: బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన నర్సవ్వ మృతి చెందింది. విషయం తెలుసుకుని బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సౌజన్యంతో బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏఎంసీ మాజీ డైరెక్టర్ బందెళ్ల ప్రభాకర్, సురేశ్, శ్యామ్, బాగారెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వయం పాలన

నార్సింగి జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పాలన నిర్వహించిన విద్యార్థులు

చేగుంట, మార్చి 1: నార్సింగి జడ్పీహెచ్ఎస్‌లో స్వయం పాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎంగా భరత్, హారిక, డీఈవోగా అరవింద్, ఏంఈవోగా కావ్య, టీచర్లుగా నిఖిత, శ్వేత, అర్షియా, శ్రీకాంత్, ఉదయ్, సాయిచరణ్, అమన్‌పాషా, నవీన్, పీడీగా నవీన్ వ్యవహరించారు.

చేగుంటలో..

చేగుంటలోని శ్రీకృష్ణావేణి పాఠశాలలో విద్యా శాఖాధికారిగా జోహల్‌రాజ్, జిల్లా పాలన అధికారిగా సాయితేజ, డీఈవోగా మున్నా, ఎంఈవోగా అవినాశ్, కరెస్పాండెంట్‌గా శివ ప్రసాద్, సాత్విక్, డైరెక్టర్‌గా రాజ్‌కుమార్, హెచ్ఎంగా సాయికౌశిక్, వైస్ ప్రిన్సిపాల్‌గా సాయినిఖిల్ వ్యవరించారు. పాఠశాల డైరెక్టర్ ద్యావ రేణుకా లింగమూర్తి, ప్రిన్సిపాల్ వివేక్‌వర్ధన్ పర్యవేక్షించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వైభవంగా రథోత్సవం

చిలిపిచెడ్, మార్చి 1: మహా శివరాత్రిని పురస్కరించుకుని చండూర్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి రథోత్సవాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

శివ్వంపేట, మార్చి 1: పాంబండ ప్రభుత్వ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. హెచ్ఎంగా అరవింద్, డీఈవోగా వినయ్, ఎంఈఓగా అభిలాస్, ఉపాధ్యాయులుగా అయేషా, మధుప్రియ, పల్లవి, లత, పీఈటీగా చరణ్, భూపాల్, రాఘవ, దీపక్ వ్యవహరించారు.

అంగన్‌వాడీల్లో సమయపాలన పాటించాలి

మెదక్‌రూరల్, మార్చి 1: అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు సమయపాలన పాటించాలని ఇన్‌చార్జి సీడీపీవో రమణమ్మ అన్నారు. శనివారం టీఎస్జీవో భవనంలో మెదక్ ఐసీడీఎస్ ప్రాజెక్టులోని అంగన్‌వాడీ కేంద్రల టీచర్లు ఆయాలకు పోషకమాస సమావేశాన్ని నిర్వహించారు. మెనూ ప్రకారం చిన్నారులకు భోజనాన్ని అందించాలన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

రామాయంపేట, మార్చి 1: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యువజ్యోతి క్లబ్ నిర్వాహకుడు, యోగా మాస్టర్ బొంతల సత్యనారాయణ అన్నారు. శనివారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉచితంగా యోగా క్లాసులు నిర్వహించారు. యోగాతో మానసిక, అనారోగ్య సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఉచితంగా యోగాసనాలు నేర్పించనున్నట్లు తెలిపారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

చిన్నశంకరంపేట, మార్చి1: చిన్నశంకరంపేటలో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సోమేశ్వరస్వామి స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. శనివారం తెల్లవారుజామున భక్తులు అగ్నిగుండాలు తొక్కారు. స్వామి వారికి ఒడిబియ్యాన్ని సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ **M/s. Positive Ware Housing and Scientific Storage** వారి **MD** శ్రీ జే.వీ. ఆర్.కిశోర్ బాబు గారు ప్రతినిధిగా ఉన్నారు. వారు గోడౌన్లు **A** మరియు **B** యొక్క ఏకైక మరియు సంపూర్ణ యజమాని మరియు కర్తగా ఉన్నారు. గోడౌన్లు సంఖ్య **7-100/G**, సర్వే నంబరు **29/A** మరియు **29/AA**, బాలానగర్ గ్రామ పంచాయతీ, మెదక్ జిల్లాలో ఉన్నవి. కొంతమంది అనధికార వ్యక్తులు వారు యజమానులుగా మరియు కర్తలుగా పేర్కొని నా క్లయింట్ గోడౌన్‌పై పోస్టర్లు మరియు చిత్రాలు అతికిస్తున్నారు మరియు తాము యజమానులు అని ప్రతిపాదిస్తున్నారు. కావున ఈ హెచ్చరిక ఇవ్వబడింది. ఈ అనధికార వ్యక్తులతో ఏదైనా లావాదేవీలు జరిపితే, అది రద్దు చేయబడుతుంది మరియు వారు చేసిన లావాదేవీలకు వారే బాధ్యులుగా ఉందురు.

సం/- పి.ఆర్.మనోహర్, వకీల్
G3 శిరేఖా అపార్ట్‌మెంట్స్
తిరుమలగిరి క్రాస్ రోడ్,
సికింద్రాబాద్-500015
మొబైల్: 9393091930

I.A.NO. 3 OF 2023
IN
F.D.P. IA.NO. 663 OF 2019
IN
O.S.NO. 27 OF 2004

BETWEEN:

1. Smt. Balamani. D/o. Late A.Manikya Reddy, W/o. Sangareddy, Age: 62 yrs., R/o. House Hold, R/o. Tandur Kichannapet Village, Nagireddypet Mandal, Kamareddy Dist. ...Pet / Respondent

AND

1. Smt. Swaroopa alias Rupa, W/o. Corru Bhaskar Reddy, Age: 50 yrs., Occu: House Wife, Now R/o. H.No. 68, YSR Nest Dream Value, Manikonda, Hyderabad. ...Respondents / Petitioner

AND

2. Sri Akireddygari Ram Reddy, S/o. Late A.Manikya Reddy, Age: 67 yrs., R/o. Chandur Village, Chilpuchedu Mandal, Medak Dist. Presently at H.No. 3-4-39/1, Fathekhan Darga, Sangareddy, Sangareddy Dist.
3. Akireddygari Malla Reddy (Died) Lr Res No. 6.
4. Akireddygari Manikya Reddy (Died).
5. Smt. Anasuya, D/o. Late A.Manikya Reddy, W/o. Sudhakar Reddy, Age: 57 yrs., R/o. Kohir Village, & Mandal, Sangareddy Dist.
6. Smt. Akireddygari Rangamma, W/o. Late Akireddygari Malla Reddy, Age: 80 yrs., R/o. Chandur Village, Chilpuchedu Mandal, Medak Dist. ...Respondents / Defendants

NOTICE

It is informed you that Petitioner file the above case vide I.A.NO. 3 OF 2023 IN FDP I.A.NO. 663 OF 2019 IN 03 No. 27 of 2004; case is posted for appearance of Respondents No. 6, the case is pending before the Hon'ble Senior Civil JUDGE at MEDAK. And said case is posted for your appearance, on the day 05-03-2025 at 10-30 A.M. on otherwise decided on merits.

VINOD KUMAR SRIVASTAV, Advocate
H.No. 1-3-29/o, Vazeer Plaza Apart, Ramnagar, Medak, **Cell No. 9392012579.**
Date: 26-02-2025, Place: Medak.